గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమండ్రి నగరానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు ఎంపీ మార్గాని భరత్ రామ్ బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ గవర్నర్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. కొద్ది సేపు గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముచ్చటించారు.

గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలి

జెఎన్‌టియుకె, నన్నయ స్నాతకోత్సవాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, రాజానగరం

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. కాకినాడలోని జెఎన్‌టియుకె 10వ స్నాతకోత్సవంలో బుధవారం గవర్నర్ పాల్గొన్నారు. పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియుకె న్యాక్ ఎం గ్రేడ్, యుసిఇకె ఎన్ఐఎ గుర్తింపు సాధించినందుకు యూనివర్శిటీ అధికారులను ప్రశంసించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించడంలో దేశంలోని యువతకు మార్గనిర్దేశం చేసే బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని రూపుదిద్దడంలో విద్యా సంస్థల బాధ్యత ఎంతో ఉందన్నారు. ప్రజల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తమను తాము విశ్వసించాలని, తమ జ్ఞానం, సామర్థ్యాలపై అత్యంత విశ్వాసం చూపాలని సూచించారు. ప్రకాశవంతమైన రేపటి కోసం ఆశాజనకంగా ఉండాలని సూచించారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నైతిక, రాజ్యాంగ విలువలు, సామాజిక శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు, భాషలు, ఉత్సుకత, శాస్త్రీయ స్వభావం, సృజనాత్మకత, సేవాస్ఫూర్తి, సాంకేతికత అధ్యయనం చేసేలా రూపొందించాలని కోరారు. ముఖ్యఅతిథి ఎస్.వెంకట శేషాచారి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను ఒడిసిపట్టాలని, ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, భవిష్యత్తులో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేస్తోందన్నారు. విసి జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీ 3.45 స్కోర్‌తో న్యాక్ ఎం గ్రేడ్ పొందిందని తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ప్రకారం ఆర్-23 సిలబస్‌ను రూపకల్పన చేశామన్నారు. స్వీయ అభ్యాస సామర్థ్యాన్ని మెరుగుపర్చడం కోసం మరిన్ని ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించబోతున్నామన్నారు. జెఎన్‌టియుకె పరిధిలోని 22 ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు 2023-2024 విద్యా సంవత్సరం నుంచి స్వయం ప్రతిపత్తి పొందాయన్నారు. స్నాతకోత్సవంలో 64 మందికి పిహెచ్‌డి అవార్డులు, 21 మందికి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎల్.సుమలత, ఒఎస్ ప్రొఫెసర్ డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాకినాడలో జెఎన్‌టియుకె స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

రాజమహేంద్రవరం నన్నయ యూనివర్శిటీలో సుధా నారాయణ మూర్తికి డాక్టరేట్ అందిస్తున్న గవర్నర్ నజీర్

రాజానగరం : విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు సాధించిన జ్ఞానం ప్రపంచానికి ఉత్తమ పౌరులుగా అందిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో విసి ప్రొఫెసర్ కె.పద్మరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ మాట్లాడారు. విద్యను సమాజ శ్రేయస్సుకు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంపాదించిన జ్ఞానం సంకుచిత, మత పరమైన ఆలోచనలకు దారితీయ కూడదని సూచించారు. జీవితంపై విస్తత, సానుభూతితో కూడిన అవగాహనకు దారితీయాలని, విశ్వవిద్యాలయంలో పొందిన జ్ఞానం, ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి తెలుగు సాహిత్యంలో గొప్ప శాస్త్రీయ కవి నన్నయ పేరు పెట్టారని, ఆయన కవితా దృష్టి అసమానమైనదని, స్వేచ్ఛానువాదం, మానవ సంస్కృతి అభివద్ధిలో ఆయనది ఒక గొప్ప యుగంగా చెప్పారు. ముఖ్య అతిథి ఇన్ఫోసిస్ చైర్‌పర్సన్, పద్మభూషణ్ సుధా నారాయణమూర్తి మాట్లాడుతూ కాలేజీలో గడిపిన జీవితానికీ, సమాజంలో జీవితానికి చాలా తేడా ఉంటుందన్నారు. సమాజంలో గౌరవంగా ఉండేవిధంగా ఉండాలన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లి ఏలా గౌరవిస్తాము అదేవిధంగా ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నా మాతృభాషను గౌరవించాలన్నారు.

అనంతరం కోర్సులు పూర్తి చేసిన 8582, అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 50173 మంది విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. ఇన్ఫోసిస్ అధినేత సుధా నారాయణమూర్తి తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతికి గవర్నర్ డాక్టరేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, వైసిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎస్‌పి పి.జగదీష్, జెసి ఎన్.శేషు భరత్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచేందుకు కృషి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

భారతదేశం జనాభాలో చైనాతో సమానంగా ఉన్నా, క్రీడాకారులు మాత్రం ఆ విధంగా లేరని, దీనికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జిల్లా స్థాయి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జేసీ తేజ్ భరత్, కమిషనర్ కె.దినేష్ కుమార్ హాజరయ్యారు. ముఖ్య అతిథి ఎంపీ భరత్ మాట్లాడుతూ దేశంలో క్రీడాకారులకు కొదవ లేదని, అయితే వారిని ప్రోత్సహించి తర్ఫీదు ఇవ్వడానికి అవసరమైన కనీస సౌకర్యాలు లేవన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటుతున్నా క్రీడా రంగంలో మన దేశం ప్రతిభ చూపకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమన్నారు. గ్రామీణ యువతకు క్రీడలపై ఆసక్తి ఉన్నా వారికి సరైన శిక్షణ ఇచ్చేవారు లేరన్నారు. ఒలంపిక్స్‌లో స్వర్ణ, రజిత, కాంస్య మెడల్స్ 900 ఉన్నా ఎందుకు భారతీయులు సాధించలేకపోతున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలు, పాలకులపై ఉందన్నారు. పార్లమెంటులో పదేపదే ఎంపీలు ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో చర్చించగా, వత్తిడి చేయగా స్పోర్ట్స్ బడ్జెట్ రూ.2 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలోని ప్రతిభ వెలికి తీసేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగని.. ఇక్కడితో ఆగకుండా క్రీడాకారులకు అన్ని విధాలా శిక్షణ ఇవ్వడం, వారి సాధనకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారిణితో ముచ్చటిస్తున్న కలెక్టర్ మాధవీలత

'రాజీనామా ఎప్పుడు చేస్తారు భరత్'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రావసరాల అంశాలను పార్లమెంట్‌లో తానే లేవనెత్తుతున్నానని, తాను కష్టపడిన దానిలో 50 శాతం మరే ఎంపీ అయినా కష్టపడుతున్నట్టు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని భరత్ రామ్ ఎప్పుడు రాజీనామా చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎంపీలు భరత్ రామ్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వంగా గీత 2019 నుంచి ఇప్పటి వరకూ ఎన్నిసార్లు డిబేట్లు చేశారు, ఎవరెవరు ఏ అంశాలు లేవనెత్తారు, ఏ అంశాలపై చర్చించారన్న విషయాలను వివరించారు. ఎంపీలు కింజరాపు రామ్మోహన్‌నాయుడు 80, వంగా గీతా 75 డిబేట్లు చేయగా, మార్గాని భరత్ రామ్ మాత్రం కేవలం 46 సార్లు డిబేట్లు చేశారని వివరించారు. వాస్తవ దూరమైన చాలెంజ్‌లు భరత్ రామ్ చాలా విసిరారని, రాష్ట్ర హక్కుల కోసం ఏనాడూ కేంద్రాన్ని నిలదీసిన సందర్భం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సిగ్గు లేకుండా కేంద్రాన్ని నిధులు అడగడం ఏమిటని ఎద్దేవా చేశారు. పోలవరం విషయంపై పార్లమెంట్‌లో ఎంపీ భరత్ మాట్లాడిరది శూన్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురారు కానీ... నగర పాలక సంస్థ నిధులను దుర్వినియోగం చేస్తూ ప్రజల సొమ్మును తన బిల్డప్ కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.

'సిఎం వైఎస్.జగన్ పాలనలో ప్రజలకు నష్టం'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి జగన్ పెత్తందారీ పాలనలో ప్రజలంతా నష్టపోతున్నారని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 'పెత్తందారీ పాలనలో నష్టపోయిన ప్రజలు' అనే నినాదంతో టిడిపి సీనియర్ నాయకుడు వెలమ దుర్గా ప్రసాదరావు రూపొందించిన కరపత్రాన్ని తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఏ విధంగా సంక్షేమం లభించింది, వారు ఏ విధంగా అభివద్ధి చెందారో, జగన్ పాలనలో ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ కరపత్రంలో వివరించారని తెలిపారు. అన్న క్యాంటీన్లు తీసేయడం వల్ల లక్షలాది మంది పేదలు ఆకలితో అలమటించే దుస్థితి నెలకొందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేసి ఆ భారాన్ని పరోక్షంలో పేద ప్రజలపై మోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు నష్టపోకుండా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమిని బలపరచి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వాసు

చిరంజీవిని అభినందిస్తున్న చంటి

చిరంజీవికి పుల్లా చంటి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కడియం

మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషన్ అవార్డు వచ్చిన సందర్భంగా కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, శ్రీ సత్యదేవ నర్సరీ అధినేత పుల్లా చంటి చిరంజీవిని బుధవారం హైదరాబాదులో ఆయన స్వగృహంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. గతంలో చిరంజీవి జిల్లాలో పర్యటించినప్పుడు అనేకమార్లు తమ నర్సరిని సందర్శించారని, అదే అభిమానం తమపై ఆయనకు ఇంకా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవ అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పుల్లా తెలిపారు.

వైసిపి పోలింగ్ బూత్స్ ఇన్‌ఛార్జిగా వాసు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మాజీ కార్పొరేటర్, వైసిపి సీనియర్ నాయకుడు అజ్జరపు వాసును నగరంలో వైసిపి బూత్స్ ఇన్చార్జిగా నియమించినట్టు ఎంపీ భరత్ తెలిపారు. నగరంలో నాలుగు క్లస్టర్స్‌గా పార్టీ ప్రకటించిందని, ఈ క్లష్టర్స్‌కు హెడ్‌గా అజ్జరపును పార్టీ ఖరారు చేసిందన్నారు. త్వరలో పార్టీ అధినేత, సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఎంపీ భరత్ తెలిపారు.

జగనన్న కాలనీ స్థలాలకు రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన జగనన్న కాలనీ ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్లు పంచాయతీ కార్యదర్శి స్థాయిలో చేస్తున్నట్టు తహశీల్దార్ జి.కనకరాజు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020లో కేటాయించిన జగనన్న కాలనీ స్థలాలకు సంబంధించి, పట్టా భూములకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, 2025వ సంవత్సరం తర్వాత మాత్రమే బదలాయించుకునే వాటిని హక్కు లబ్ధిదారునికి ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ చెప్పారు. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించి రసీదులు, బిల్లులు కూడా తీసుకుని వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో వేలివెన్ను సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ పాఠశాలలను మెర్జ్ చేయడం వల్ల పలు గ్రామాలలో దూరం అధికం కావడం, తద్వారా చిన్నారులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారని, పలుమార్లు ప్రమాదాలకు కూడా గురవడం జరుగుతుందన్నారు. తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు ఉపాధి హామీ పనులపై ప్రశ్నించారు. సభలో పలువురు నేతలు అడిగిన ప్రశ్నలకు ఎంపిడిఒ జివిఎస్‌ఆర్‌కె.రాజు మాట్లాడుతూ గైర్హాజరైన మండల అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, జెడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య తదితరులు సభ్యుల ప్రశ్నలకు తగిన వివరణ ఇచ్చారు. సమావేశం ముగింపు అనంతరం బదిలీ అయిన ఎంపిడిఒ జిబిఎస్‌కె.రాజుకు ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, నాయకులు శాలువా కప్పి సన్మానించారు.



ఎంపిడిఒను సన్మానిస్తున్న నాయకులు, సిబ్బంది

42వ వార్డులో సిద్ధం పోస్టర్స్ పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు 'సిద్ధం' అంటూ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, అందుకు అన్ని వర్గాలూ మద్దతిస్తూ ముందుకు రావడం శుభపరిణామమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని 48వ డివిజన్ పనస చెట్టు సెంటర్లో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో వందలాది ఆటో డ్రైవర్లు 'సిద్ధం' కార్యక్రమానికి మద్దతు తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డే సిఎం కావాలంటూ నినాదాలిచ్చారు. తమ ఆటోలకు 'సిద్ధం' పోస్టర్స్‌ను అంటించుకున్నారు. తొలుత ఈ పోస్టర్స్‌ను కొన్ని ఆటోలకు ఎంపీ భరత్, అజ్జరపు వాసు అంటించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ వైసిపికి మద్దతిస్తూ వందలాది ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశిస్తున్న 'వై నాట్ 175'కు రాజమండ్రి నుంచే శ్రీకారం చుడదామన్నారు. నగరంలో సీటు గెలిచి జగన్‌కు కానుకగా ఇస్తామన్నారు.

పొగాకును పరిశీలిస్తున్న బోర్డు సిబ్బంది

పొగాకు క్యూరింగ్‌లో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-గోపాలపురం

పొగాకు క్యూరింగ్ సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య అన్నారు. మండలంలోని వేళ్లచింతలగూడెం, చిట్యాల, పెద్దాపురం గ్రామాల్లో బుధవారం పొగాకు బ్యారన్ల వద్ద క్యూరింగ్ విధానాన్ని బోర్డు సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ఆదిశేషయ్య మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలని క్యూరింగ్ సమయంలో పక్వానికి వచ్చిన ఆకుమాత్రమే క్యూరింగ్ చేయాలన్నారు. మల్లెబోడు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఆయన వెంట గోపాలపురం పొగాకు వేలం నిర్వాహణాధికారి అమూల్ డి.శ్యామ్, సీనియర్ గ్రేడింగ్ అధికారి పి.హేమస్మిత, సిటిఆర్ఐ, ఐటిసి శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

4న గ్రూప్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గ్రూప్స్ పరీక్షలపై ఫిబ్రవరి 4న ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. అవగాహన సదస్సు పోస్టర్‌ను బుధవారం స్థానిక గౌతమి గ్రంథాలయం వద్ద యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయకర్, ఎ.షరీఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.రాజులోవ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బి.పవన్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గోకరం బస్టాండ్ వద్ద ఆనం కళా కేంద్రంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సులో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, ముఖ్య వక్తగా పోటీ పరీక్షల నిపుణులు ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు పాల్గొంటారన్నారు. ఈ సదస్సులో ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, భారత సమాజం అనే రెండు పుస్తకాలను అభ్యర్థులకు ఉచితంగా మెటీరియల్ అందిస్తారని తెలిపారు. గ్రూప్స్, డివైఇఒ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధానంపై కెఎస్.లక్ష్మణ రావు అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రూప్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ ఉచిత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

టిడిపి నేత తిలక్ మరణం తీరని లోటు

ప్రజాశక్తి-తాళ్లపూడి

టిడిపి జిల్లా నాయకుడు రాపాక బాలగంగాధర్ తిలక్ మృతి పార్టీతో పాటు అందరికీ తీరని లోటని మాజీ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. మలకపల్లి పంచాయతీ సర్పంచ్ రాపాక రాజేశ్వరి కుమారుడు తిలక్ బుధవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే జవహర్, పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి తదితరులు మలకపల్లి వచ్చి తిలక్ భౌతిక కాయంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళు లర్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

ఎస్‌సి, బిసి కార్పొరేషన్లకు నిధులు ఎక్కడ..

ప్రజాశక్తి-గోకవరం

ఎస్‌సి, బిసి, ఒసి కార్పొరేషన్లకు నిధులు ఎక్కడ అని గోకవరం టిడిపి నాయకులు గాజింగం సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, ఎస్‌సి సెల్ కార్యదర్శి గునుపే భరత్ ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. 2019లో వైసిపి అధికారంలో వచ్చిన తర్వాత ఇప్పుడు వరకు ఎస్‌సి కార్పొరేషన్ నిధులు రాష్ట్రంలో ఎవరికీ ఇవ్వలేదన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఎస్‌సి, బిసి, ఒసి కార్పొరేషన్ నిధులను ప్రజలకు ఇవ్వకుండా మోసం చేస్తూ లక్షల కోట్ల అప్పులు చేసి ఆ భారాన్ని సామాన్యమైన ప్రజల మీద మోపుతూ తమ పార్టీ పథకాలకు ఖర్చు పెడుతున్నారని చెప్పారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచి ప్రజలను మోసం చేసిన ఘనత వైఎస్.జగన్‌కే దక్కుందన్నారు.

కార్టూ'నిజం'



నిరసన తెలుపుతున్న లాయర్లు

భూహక్కు చట్టంపై లాయర్ల నిరసన

ప్రజాశక్తి-చాగల్లు

ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టానికి వ్యతిరేకంగా బుధవారం న్యాయవాదులందరూ నిరసన తెలిపారు. చాగల్లు మెయిన్ రోడ్డు ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. చాగల్లు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది కోడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ చట్టం అమల్లోకి వస్తే సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. కోర్టులు చేయలేని పనులు రెవెన్యూ అధికారులతో చేయిస్తారని, 563 కోర్టులు చేయలేని పని 25 రెవెన్యూ బోర్డులు ఎలా చేస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎం.రవికుమార్, ఎస్.సూర్యనారాయణ, డి.రవిశంకర్, ఎం.అర్జునుడు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వెంకన్నబాబు ఆలయంలో హుండీల చోరీ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోనిసోమవరం గ్రామంలోని వెంకన్న బాబు ఆలయంలో మంగళవారం రాత్రి దుండగులు హుండీలు చోరీ చేశారు. దీంతో జగ్గంపేట సిఐ లక్ష్మణ్, కిర్లంపూడి ఎస్ఐ జబీర్ క్లూస్ టీంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.5 వేల చొప్పున జరిమానా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మహిళ మెడలో 3 కాసుల బంగారం గొలుసును లాక్కుపోయిన కేసులో ముగ్గిరి ముద్దాయిలకు కోర్టు రూ.5 వేలు చొప్పున జరిమానా విధించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాల ప్రకారం.. 2020 సంవత్సరంలో ఒక మహిళా మెడలో ముగ్గురు ముద్దాయిలు మూడు కాసుల బంగారం గొలుసును లాక్కుపోయారు. ఈ మేరకు నమోదు చేసిన కేసులో ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో మూడో అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సి.రమ్య ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించారు.

మద్యం స్వాధీనం-వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కెవెన్ జోషి తెలిపారు. ఎస్. యానంలో మంగళవారం రాత్రి గస్తీ తిరుగుతుండగా అదే గ్రామానికి చెందిన పలచోళ్ళ శ్రీరామమూర్తి ఎటువంటి అనుమతి లేని 48 క్వార్టర్ మద్యం బాటిల్స్, 4 బీరు సీసాలు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

గృహంలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని అల్లిపూడి గ్రామంలో బుధవారం ప్రయివేటు విద్యాసంస్థలకు చెందిన బస్సు మేక పిల్లను తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న గృహంలోకి దూసుకుపోయింది. కోటనందూరు గ్రామానికి చెందిన ప్రయివేటు విద్యాసంస్థ నుంచి పలు గ్రామాలకు చెందిన విద్యార్థులను స్వగ్రామాలకు తరలిస్తుండగా అల్లిపూడి గ్రామంలో ఎదురుగా వస్తున్న మేక పిల్లను తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న ఇంటిలోకి దూసుకుపోయింది. ముందు భాగంలో కూర్చున్న ఉపాధ్యాయురాలు గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు.

ర్యాలిలో బంగారం చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలీ గ్రామంలో బంగారం చోరీ చేసిన సంఘటనపై బుధవారం పోలీసులు కేసును మోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామం శివారు బుల్లియ్య రేవు చెందిన చొల్లంగి బంగారయ్య ఎప్పటిలాగే బుధవారం ఇంటికి తాళాలు వేసి కూలి పనికి వెళ్ళాడు. మధ్యాహ్నం వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరచి ఉండడంతో లోనికి వెళ్లి చూచేసరికి బీరువాలో ఉన్న 15 గ్రాముల బంగారం లేకపోవడం సామాన్లన్నీ చెల్లాచెదురుగా ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు బంగారు దొంగలించారని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ బివి.కిరణ్ కుమార్ అమలాపురం నుంచి క్లూస్ టీమ్ రప్పించి వేలిముద్రలను సేకరించారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యానాం వార్తలు

పరిహారం కోసం మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు ఒఎన్‌జిసి ద్వారా రావాల్సిన నష్ట పరిహారాన్ని చెల్లించాలంటూ మత్స్యకారులు ధర్నా చేపట్టారు. మత్స్యకారుల యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహం సమీపంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మత్స్యకారులు.అరదాడి పోసియ్య, లంకె జాన్, మేడ భైరవస్వామి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో 13 గ్రామాల మత్స్యకార నాయకులు, పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ధర్నాకు మద్దతు ప్రకటించి, తన అభిమానులు కార్యకర్తలు ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ చమురు సంస్థలు నిర్వహిస్తున్న కార్యకలాపాల వల్ల చేపల వేట ఉపాధి కోల్పోయిన బాధిత మత్స్యకార కుటుంబాలకు నష్టపరహారాన్ని తక్షణమే ఒఎన్‌జిసి, పుదుచ్చేరి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వందలాది మందితో యానాం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండు సిద్ధార, కుమార్, మూదే హరిచంద్ర, మల్లాడి సత్తిబాబు, గుత్తుల రామారావు, మల్లాడి బీరస్వామి, పి వెంకటేశ్వరరావు, నక్కల సుబ్బన్న, కాకి నాగేశ్వరరావు, దుగ్గుదుర్తి అనిత, కొమ్ము కుమారి, లంకే లోవరాజు, సబ్బతి లోకేశ్వరరావు, గోపి సురేష్ పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇప్పించాలి

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారానికి సంబంధించిన అంశాన్ని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం పుదుచ్చేరి సిఎం రంగస్వామి దృష్టికి తీసుకెళ్లారు. మత్స్యకారులు వేటను కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే పరిహారం చెల్లించాలని కోరినట్లు ఎంఎల్‌ఎ తెలిపారు. సీఎం రంగస్వామి సానుకూలంగా స్పందించారని, లోక్‌సభ ఎన్నికలకు ముందే నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ఇప్పటికే ఒఎన్‌జిసి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఫరంపేటలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ పెద్దలు ఆర్‌ఎఒ మునిస్వామిని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం ఆర్‌ఎఒకు అందించి మాట్లాడారు. తమ గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రైమరీ స్కూల్ అండ్ హైస్కూల్‌ను ఆనుకుని ఉన్న చెరువు గోడ కూలిపోవడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. తక్షణమే గోడ నిర్మించాలని కోరారు.

గోల్డ్ మెడల్ విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ద్వారా బుధవారం గోల్డ్ మెడల్, డిగ్రీ పట్టా పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉండ్రాజవరం విద్యార్థిని ఆళ్ల జయ సురేఖను పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, పలువురు అభినందించారు. ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఆళ్ల సుబ్బారావు కుమార్తె జయ సురేఖ జెఎన్‌టియుకెలో 2019-23లో బి.టెక్ డిగ్రీ పూర్తి చేసింది. ప్రస్తుతం ఒడిస్సా రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీగా పని చేస్తోంది. ఇండియన్ ఇంజనీర్ సర్వీసు సాధించడమే తన లక్ష్యంగా ఆమె చెబుతోంది.

అవార్డు అందుకుంటున్న విద్యార్థిని

శ్రీ గౌతమిలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు

ప్రజాశక్తి-గోపాలపురం

శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కొండవీటి విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కెఎస్‌డి.ఆశీర్వాదం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఒక లక్ష్యంతో, క్రమశిక్షణతో నిరంతర శ్రమతో, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించకూడదని చెప్పారు. ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. శీర్వాదం, సునీత దంపతులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ వై.ప్రసాద్, సంపత్ కుమార్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ హాజరయ్యారు.

జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్, నాయకురాలు జె.లక్ష్మీప్రియ మాట్లాడుతూ 2021 నుంచి జిజిహెచ్‌లో శానిటేషన్ నిర్వహణ కాంట్రాక్టు పొందిన కృష్ణా కన్స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ గతంలో ఎన్నడూ లేనివిధంగా పిఎఫ్ చెల్లింపుల్లో యజమానులు చెల్లించవలసిన వాటా కూడా కార్మికుల జీతాల నుంచి కత్తిరింపులు చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకువండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీతాల్లో అదనపు కోతలను నివరించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, యూనియన్ నాయకులు ఆర్.రమేష్, జె.శేషు, ఎస్.వాసు, కృష్ణవేణి, రమణమ్మ, పుష్ప, తలుపులమ్మ, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలతో తలారి భేటీ

ప్రజాశక్తి-చాగల్లు

గోపాలపురం ఎంఎల్‌ఎ, వైసిపి కొవ్వూరు ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు చాగల్లులో ముఖ్య నాయకులు కార్యకర్తలను బుధవారం కలిసి పార్టీ విజయానికి తనకు సహకరించాలని కోరారు. శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో ఆయన వారితో సమావేశమై మాట్లాడారు. ఫిబ్రవరి 3న ఏలూరు సమీపంలో జరిగే సిద్ధం సభకు మండలంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ తరలి రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎంపిపి మట్టా వెంకటరావు, సిఎస్ దుర్గా మల్లేశ్వరరావు, జుట్ట కొండలరావు, గారపాటి శ్రీనివాస్, మేక రాజు, బండి అబ్బులు, గన్నమనేని భాస్కరరావు, ఉప్పులూరు సూరిబాబు పాల్గొన్నారు

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన జీరి విజయలక్ష్మి, భర్త: (లేటు) జీరి రాంబాబు, డో.నెం. 86-23-6, పార్క్ వీధి, వి.ఎల్.పురం, రాజమండ్రి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు భర్త గారైన (లేటు) జీరి రాంబాబు పేరున గల ఒరిజినల్ **దస్తావేజులు నెం. 8793/1992, Dt. 5-10-1992, SRO, రాజమండ్రి** నెంబర్లు గల దస్తావేజులు **ది. 25-01-2024వ తేదీన** నా క్లయింటు బ్యాగులో పెట్టుకొని ఎ.వి.అప్పారావు రోడ్డు వైపు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిననూ కనిపించలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నా క్లయింటుకు గాని, నాకు గాని తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

తీడ ఆంజనేయులు, అడ్వకేట్
రాజమండ్రి, సెల్: 9849996634

రగ్బీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం

సబ్ జూనియర్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టును బుధవారం ఎంపిక చేశారు. స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ జట్టును ఎంపిక చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూలల నుంచి 85 మంది బాలబాలికలు పాల్గొనగా 12 మంది బాలుర్లు 12 మంది బాలికలు మొత్తం 24 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు విశాఖపట్నం జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటారని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడి శెట్టి నాగేంద్ర కుమార్, కోచ్ పి.లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కమిటీ చైర్మన్ కె.నాగలింగేశ్వరరావు, కె.పద్మనాభం, బి.వంశీ, నవీన్, సతీష్ పాల్గొన్నారు.

తోట దంపతులను సత్కరిస్తున్న సహోద్యోగులు

తోట దంపతులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కడియం

ఉద్యోగ విరమణ చేసిన కడియం ప్రభుత్వాసుపత్రి ఆఫీస్ సబార్డినేట్ తోట సూర్యప్రకాశరావు దంపతులను బుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక కల్యాణ మండపంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది సూర్యప్రకాశరావు దంపతులకు మొక్కలు, పూలబొకేలు, జ్ఞాపికలు అందజేసి పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి.రవికుమార్, పలువురు నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-దేవరపల్లి

త్వరలో జరగనున్న అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో ఇవిఎంల వినియోగంపై దేవరపల్లి సచివాలయం-1 వద్ద తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ఎలా వేయాలి ఇవిఎం ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ బివి.మణికంఠ, కంప్యూటర్ ఆపరేటర్ బిఎంఎస్.కుమార్, విఆర్ఒ సంతోష్ పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్ ఆసరా అందజేత

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం ఎఎంసి ఆవరణలో వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇందిరా క్రాంతి పథం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అందరూ హాజరవ్వాలని కోరారు.

'చలో చెన్నై'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతియ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్న చలో చెన్నై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. చెన్నైలో జరుగుతున్న విద్యార్థుల లాంగ్‌మార్చ్‌లో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఎస్ఎఫ్ఐ విద్యార్థులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైలో ఫిబ్రవరి 1న జరుగుతున్న విద్యార్థుల లాంగ్ మార్చ్‌కు ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా బందం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు పి.వరహాలు, ఎమ్.గంగాసూరిబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని మొత్తం నాశనం చేస్తుందని విమర్శించారు. విద్యను ప్రయివేటీకరణ, కాషాయీకరణ చేస్తోందన్నారు. శ్రీకాంత్, లోవరాజు, అరుణ్, గోపాల్, జయరామ్, అభిషేక్, జగదీష్, చిన్ని, లోవరాజు, వెంకటేష్, జాని తరలివెళ్లారు.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, కాకినాడ
O.S. No. 190 / 2017

బిట్వీన్:
కర్రి బాబు మహేష్ -వాది
మరియు
1. అల్లాడ శారదాదేవి, వగైరా -ప్రతివాదులు

టు:
ప్రపోజ్డ్ పార్టీ/8వ ప్రతివాది:
కాకర్లపూడి సత్యనారాయణరాజు, (తండ్రి) లేటు శ్రీ అనంత పద్మనాభరాజు, డోర్ నెంబర్ 3-20, సాయి గణేష్ వీధి, వాకలపూడి, కాకినాడ.

పై నెంబర్ దావాలో మిమ్ములను 8వ ప్రతివాదిగా చేర్పించమని మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందుచే శ్రీ కోర్టు వారు ది. 09-02-2024 సం॥ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా రోజు అనగా **ది. 09-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీకు అభ్యంతరములు ఏమైనా ఉన్న యెడల మనవి చేసుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తరువులు ప్రకారం)

ఉప్పులూరి రామారావు
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
ది.31-01-2024 సెల్:9949045514

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 24/2023, O.S. 49/2014

Between:
M/s. N.S.L. KRISHNA VENI SUGARS LTD., Ramakrishnapur Village rep. by its authorised person
Mr. N. Bhaskar Rao ...DHr / Plaintiff
and
L. LAVA RAJU AND 2 OTHERS ...JDrs / Defendants

JDr No. 3 :
S. Lava Kumar, S/o. Nookaraju, Age 69 Years, Agriculture & Business, R/o. Gangavaram Village, Rajavaram Post, Rowthulapudi Mandal, Kakinada District, AP - 533407.

పై నెంబరు EPలో 3వ JDrనకు DHr ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ 3వ JDr వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పిపంపివేయుచున్నారు. కావున కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **ది. 01-02-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** ఈ కోర్టువారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

పిల్లా రాజు, అడ్వకేట్
పిఠాపురం పిఠాపురం.
ది.31-01-2024 సెల్: 98668 57216

CHANGE OF SURNAME AND ADDRESS

I MUGATA GANGANNA, S/o Subba Rao, Resident of D.No: 2-82, Ramalayam Street, D.Muppavaram Village, Nidadavole Mandal, East Godavari District, Andhra Pradesh - 534302. I inform you that my name in **Passport No: H0922181** is **MUTHA GANGANNA** (Old Name) is wrongly mentioned. And also my father and my mother Surname also Wrongly metioned. But all tranctions from today will be done on **MUGATA GANGANNA** (New Name) and my father old Name Subba Rao Mutha, my Father New Name **MUGATA SUBBA RAO** and my mother Old Name **MUTHA SATYAVATHI** New Name **MUGATA SATYAVATHI,** My Old Address : D.No: 5-43, Garapati vari street, Old town, Tanuku, West Godavari, Andhra pradesh My New Address : **D.No: 2-82, Ramalayam Veedhi, D.Muppavaram, Nidadavole Mandal of Present East Godavari District.**

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
H.M.O.P. No. 169/2023

Between:
అమరాది శ్రీనివాస్ ...పిటీషనర్
మరియు
అమరాది దేవి @ కొప్పిశెట్టి దేవి ...రెస్పాండెంట్

టు: రెస్పాండెంట్:
అమరాది దేవి @ కొప్పిశెట్టి దేవి,
W/o. శ్రీనివాస్, వయస్సు 29 సం॥లు C / కాపు, డో.నెం. 1-151, నవర గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

నోటీసు

పై నెంబరు గల పిటీషనులో అమరాది శ్రీనివాస్ గారు మీ నుండి విడాకులు కోరుతూ దాఖలు చేసుకున్న పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారు ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల పిటీషన్ **ది. 15-02-2024వ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం **గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు)

కె. ఉమామహేశ్వరరావు, అడ్వకేట్
డో.నెం. 4-2-133, కూచి వారి వీధి, SBI బ్యాంక్ దగ్గర, పిఠాపురం
పిఠాపురం
ది.31-01-2024 సెల్: 98497 65899

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 144/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.c. Wing. ...*Plaintiff*
AND
Devaguptapu Prabhavathi & another ...*Defendants*

D-2: Devaguptapu Uma Maheswara Rao, S/o. Prabhakar Rao, Hindu, aged 39 years, Business, D.No. 34-6-21, Symalamba gudi Centre, Mangalavarapu Peta, Rajahmundry, E.G.Dist., Pin: 533101. ...*2nd Defendant*

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.గోపాలకృష్ణ, అడ్వకేటు
రాజమండ్రి విద్యానగర్, రాజమండ్రి
01-2-24 సెల్: 9246632656

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 1/2024

Between:
ఇందన దుర్గ, W/o. శ్రీనివాస్, హిందువు, వయస్సు 43, గృహిణి, డో.నెం. 7-182, రవీంద్రనగర్, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా. -పిటీషనర్
AND
R-1: పోతాబత్తుల విజయ, W/o. సుబ్బారావు, హిందువు, వయస్సు 46, గృహిణి, డో.నెం. 1-9-20/1, మెరక వీధి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
R-2: శ్రీ చోళ్ల చంద్రశేఖరరావు, S/o. రామచంద్రరావు, హిందువు, వయస్సు 61, బిజినెస్, డో.నెం. 1-1-12, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
R-3: ది అఫీషియల్ రిసీవర్, పశ్చిమగోదావరి జిల్లా కోర్టు కాంపౌండ్, ఏలూరు
-1, 2, 3 రెస్పాండెంట్స్

ప్రకటన

పై నెంబరులో పిటిషనరుకు, 1వ రెస్పాండెంటు యివ్వవలసిన ప్రోనోటు బాకీ యివ్వకుండా ఎగవేయు దురుద్దేశ్యంతో తన తాలూకు కొవ్వూరు మున్సిపలు లిమిట్స్‌లోని కొవ్వూరు పట్టణంలో 1వ వార్డులో ఆర్.ఎస్. నెం. 215/3 రులో డోర్ నెం. 1-9-20 రు గల యింటికి సమీపమున గల 317.08 చ॥గ॥లు ఖాళీ స్థలమును, 2వ రెస్పాండెంటు పేర ది. 26-4-2023వ తేదీ గల Regd. Sale Deed రీత్యా Alienate చేసి Insolvency Acts Commit చేసినందున సదరు 1వ రెస్పాండెంటును Insolvent గా Declare చేయించి ది. 26-4-2023వ తేదీ గల Regd. Sale Deed ను Annul చేయించి పయినుదహరించిన ఆస్తిని Administration నిమిత్తం Possession లోనికి తీసుకొనమని 3వ రెస్పాండెంటుకు Direction యిప్పించమని కోరుచూ పిటిషనరు పై నెంబరున Creditor IP దాఖలు చేసినందున అందుపయి ఎవరికైనా ఎట్టి అభ్యంతరములున్ననూ **ది. 7-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి తెలియపరచుకోవలసిందిగా యిందుమూలముగా తెలియపరచడమైనది.

యాగంటి చలపతిరావు
అడ్వకేట్, కొవ్వూరు

No.1024/PW/EE/DB/YNM/2023-24
GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT
YANAM - 533 464

PRESS NOTICE FOR e-Tender

Date: 30-01-2024

On behalf of the President of India, tenders are invited through e-Tendering by the Executive Engineer, Yanam Division, Public Work Department, Yanam for the following works from eligible firms/ Contractors registered with P.W.D., Puducherry. **The contractor/firms after purchasing the Digital Signature Certificate** can only be able to download the Press Notice, Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from **https://pudutenders.gov.in**

Tender No.	Name of work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of Constractors	Cost of Tender Schedule	Time Allowed
151/EEY/ 2023-24	Construction of additional block over the existing First floor building at Dr. S.R.K.Govt. Arts College, Yanam. (2nd Call)	₹59,47,470/- (inclusive of GST)	₹1,18,949/-	Class III and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
152/EEY/ 2023-24	Construction of toilet block and Urgent Repairs for Rajeev Gandhi Govt. English Medium High School, Yanam (2nd Call)	₹29,77,195/- (inclusive of GST)	₹59,544/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
153/EEY/ 2023-24	Supplying of 200 KVA Diesel Generator to the Govt.General Hospital, Yanam and Providing Cables, wiring and alied works to the newly erecting 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam (5th Call)	₹16,38,550/- (inclusive of GST)	₹32,771/-	Authorized Dealers/ Agencies	₹500/- + GST @ 5%	02 (Two Months)
154/EEY/ 2023-24	Providing additional lighting facilities and replacement of the existing defective lights in Indoor Stadium at YSR Sports Complex, Yanam	₹ 18,66,714/- (inclusive of GST)	₹37,334/-	Grade A&B License issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
155/EEY/ 2023-24	Improvements and face lift to the Traffic Police Station, Yanam	₹ 12,73,775/- (inclusive of GST)	₹ 25,476/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
156/EEY/ 2023-24	Urgent Improvements to false ceiling of Dr. YSR International Indoor Stadium, Yanam	₹ 11,34,153/- (inclusive of GST)	₹22,683/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
157/EEY/ 2023-24	Improvements and repairs to the Krishna Devaraya Govt. Primary School, Agraharam, Yanam (2nd Call)	₹ 7,92,785/- (inclusive of GST)	₹ 15,856/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
158/EEY/ 2023-24	Urgent Repairs to the Alluri Seetharamaraju Govt. Primary School, Dariyalathippa, Yanam.	₹ 6,24,207/- (inclusive of GST)	₹ 12,484/-	Class V and above	₹500/- + GST @ 5%	03 (Three Months)
159/EEY/ 2023-24	Urgent Repairs to the Old block of Dr. K.R.Narayanan Govt. High School, Dariyalathippa, Yanam.	₹ 5,66,503/- (inclusive of GST)	₹ 11,330/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
160/EEY/ 2023-24	Construction of two wheeler shed and Urgent repairs to the 132/33 & 11 KV Electrical Sub Station, Mettacuru, Yanam.	₹ 4,62,803/- (inclusive of GST)	₹ 9,256/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
161/EEY/ 2023-24	Urgent Repairs to the Dr. K.R. Narayanan Govt. High School, (Main Block) Dariyalathippa, Yanam, (3rd Call)	₹ 2,08,917/- (inclusive of GST)	₹ 4,178/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
162/EEY/ 2023-24	Re-Electrification to the Dr. K.R. Narayanan Govt. High School, Dariyalathippa, Yanam, (3rd Call)	₹ 3,68,721/- (inclusive of GST)	₹ 7,374/-	Grade A&B Lecense issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
163/EEY/ 2023-24	Electrification to the newly constructed 3 Nos. of class rooms (First Floor) at Subrahmanya Bharathi Govt. Primary School, Yanam	₹ 1,02,689/- (inclusive of GST)	₹ 2,054/-	Grade A&B Lecense issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	02 (Two Months)

i) Availability of NIT from website 10.00 A.M on 05-02-2024 to 4.00 P.M on 14-02-2024
Closing time for submission of e-tender : 14-02-2024 / 4.00 P.M
ii) Date and Time of opening of tender : 15-02-2024 / 10.00 A.M.

The Executive Engineer, Yanam Division, PWD, Yanam reserves the right to change the opening time and date of the tender for administrative reason by notifying the same in the website.

Tender schedule can be downloaded and submitted online through the website only by those contractors/ firms who are having Digital signature Certificate and the tender schedules cannot be purchased from the Office of the Executive Engineer, Public Works Department, Yanam by remitting the cash in the Office of the Executive Engineer and no pre request for issue of tender schedules will be entertained in the Office of the Executive Engineer.

The contractors who had downloaded the Tender Schedule from the website shall submit the Tender Schedule through online before the scheduled time of submission. (No-tender schedule to be sealed and brought to the Office of the Executive Engineer for placing in the Tender box). The contractor shall submit EMD and cost of tender schedule on or before 14-02-2024 at 4.00 P.M through online by Internet banking / NEFT / RTGS modes only for which Necessary challan will be available in the website.

Submission of EMD and Cost of Tender Document should be credited as detailed below:

The Contractor shall remit EMD and Cost of tender schedule on or before the closing date and time for submission of tender through online by Internet Banking of NEFT / RTGS modes. In Internet banking, bidders shall make payments using his / her internet banking enable account in any of the banks listed in the Annexure enclosed. The Payments gateway will display a list of banks wherein the bidder has to choose his / her bank. Upon selection, the bidder will be taken to the login page of his / her bank. The bidder has to login and proceed for paying the tender fees/ EMD. If the transaction is successful, system will be redirected to the e-Tendering portal for submission of bid.

To facilitate bidders who do not have internet banking facility, payment can be made offline through NEFT / RTGS mode. In this opinion, the contractor has to take printout of the NEFT / RTGS payment challan Auto-generated by the system and visit his / her bank to remit the requisite amount. Once payment is received in the pooling account the bidders will be able to proceed for bid submission by feeding the Unique Transaction Reference (UTR) number in the e-procurement portal.

It is advised that the bidders are advised to make payment one day in advance for validation purpose. ICICI Banks shall handle the queries of the bidders regarding online payment.

On the scheduled time and date of opening, the Executive Engineer authorizes the opening of tenders on the notified time. Constractor can access the particulars, after opening of e-tender in the web site. The Department will not liable for any delay in submission of e-tender.

A copy of the enlistment of contractor license issued by the competent authority (i.e.) copy of Registration should be scanned and uploaded.

A copy of GST registration should also be uploaded.

If the opening day of tender happens to be a Public Holiday the same will be opened on next working day.

The Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam reserves the right to reject any or all the tenders without assigning any reason thereof.

The work is covered under Puducherry Goods and Services ACT 2017 and hence the contractors, Authorized Firms/ Dealers are requested to quote the rates including the effect of GST, Additional/ Separate claim for GST will NOT be entertained on any account after the award of work. The payment is also liable for TDS as instructed by the Commercial Tax Department bases on GST.

The contact details of the Local help desk e-procurement cell, 3rd floor, A Block, Chief Secretariat, Puducherry, in Phone Nos. 0413-2220225 / 0413-2220262.

Sd/- EXECUTIVE ENGINEER
YANAM DIVISION, P.W.D., YANAM